చిరు వ్యాపారులకు బండ్లు అందజేత

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని చిలువూరులో నలుగురు చిరు వ్యాపారులకు మంగళగిరి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి సౌజన్యంతో తోపుడు బండ్లు అందజేసారు. గ్రామానికి చెందిన షేక్ బీబీజాన్, నెమలికంటి ప్రకాష్(శేషయ్య), అద్దంకి వెంకటేశ్వర్లు, మేకల నల్లబ్బాయి అను వార్లు చిరు వ్యాపారాలు చేసుకుంటు తమ వ్యాపారానికి సరైన వసతి లేదన్న సంగతి ఎమ్మెల్యే ఆర్కేకు తెలుపగా స్పందించిన ఆయన వెంటనే రోజు వారి వ్యాపారానికి తోడ్పాటును అందించేలా వారికి చిలువూరు గ్రామ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహం దగ్గర తోపుడు బండ్లను అందజేయించారు. తమ సమస్య తెలుసుకున్న వెంటనే స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆర్కేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, వైసీపీ నాయకులు వడ్డేశ్వరపు రజనీకాంత్, షేక్ జానీ, షేక్ సుభాని, తురకా మోహన దాస్, నెమలికంటి బాబురావు, జంషాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి నివాళి

విశాలాంధ్ర-పొన్నూరు : నిడుబ్రోలు క్యాబిన్ పేటకు చెందిన దుగ్గిరాల రమేష్ గత శుక్రవారం స్థానిక భావనగర్ కాలనీలో అపార్ట్ మెంట్‌లో రాడ్ బెండింగ్ వర్క్ చేస్తూ ఆరవ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారీ క్రిందపడి మృతి చెందాడు. శనివారం రమేష్ పార్థీవదేహానికి ఏఐటీయూసీ నాయకులు, రాడ్ బెండింగ్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్ కుటుంబానికి సానుభూతి తెలియజేసి యూనియన్ తరపున రూ.22 వేల ఆర్థిక సహాయం అందించారు. ఏఐటీయూసీ నాయకులు ఆరేటి రామారావు, అరుణోదయ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్, చిన్న మేస్త్రి, అన్నవరపు విజయ్ కుమార్, కన్నా, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరుల అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు, పలకలూరు రోడ్ లోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళా శాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న రావిపాటి శ్రీకాంత్‌కు విజ్ఞాన్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధికా వెల్లడించారు. వై.శ్రీనివాసరావు, ఎం.వెంకటేష్ సంయుక్త పరిశోధన పర్యవేక్షణలో శ్రీకాంత్ సమర్పించిన గ్రంధానికి డాక్టరేట్ లభించినట్లు చెప్పారు. 'పెర్ఫార్మన్స్ అనాలసిస్ ఆఫ్ హైబ్రిడ్ పవర్డ్ వెహికల్ బై అడాప్టింగ్ డిఫరెంట్ ఎంపీపీ టెక్నిక్స్ విత్ ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్స్' అనే అంశంపై పరిశోధన చేసినట్లు చెప్పారు.

ఎమ్మెల్యే చొరవతో బావికి ఐరన్ గ్రిల్ ఏర్పాటు

విశాలాంధ్ర-తాడేపల్లి : గత వారం రోజుల క్రిందట ఎమ్మెల్యే ఆర్కే వడ్డేశ్వరం, కొలనుకొండ గ్రామాలలో రోడ్ల పరిశీలనకు వెళ్లిన సందర్భంలో కొలనుకొండ గ్రామంలో ముస్లిం కాలనీలో తాగునీటి సమస్య ఉందని పబ్లిక్ తాగునీటి పంపు ఏర్పాటు చేయాలని, బావిలో చెత్త ఉందని దానిని శుభ్రం చేసి బావి పైన ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే ఆర్కేని కోరారు. వెంటనే 24 గంటల్లోపే ఎమ్మెల్యే ఆర్కే సూచనల మేరకు పబ్లిక్ తాగునీటి పంపు ఏర్పాటుచేసి భావిని శుభ్రం చేశారు. కార్పొరేషన్ అధికారులు బావి పైన ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ప్రమాద భరితంగా ఉన్న బావి మీద ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేసినందుకు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే ఆర్కేకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

చిగుళ్ళ వ్యాధులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు : సిబార్ దంత వైద్య కళాశాల, ఇండియన్ సొసైటీ ఆఫ్ పెరియోడాంటాలజీ(ఐఎస్‌పీ) సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును శనివారం ఐఎస్‌పీ ప్రెసిడెంట్ డాక్టర్ అభయ్ కోల్టే, సెక్రటరీ డాక్టర్ హర్ ప్రీత్ సింగ్ గ్రోవర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ దంత వైద్య కళాశాలల నుంచి సుమారు 300 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎస్‌పీ ప్రెసిడెంట్ డాక్టర్ అభయ్ కోల్టే మాట్లాడుతూ పీజీ విద్యార్థులకు ఐఎస్‌పీ ద్వారా రీసెర్చ్ గ్రాంట్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సెక్రటరీ డాక్టర్ హర్ ప్రీత్ సింగ్ గ్రోవర్ మాట్లాడుతూ ఐఎస్‌పీ ద్వారా ఐఎస్‌పీ పరిచయ్, ఐఎస్‌పీ కొల్లాక్యుమ్, ఐఎస్‌పీ ఇంటిగ్రేట్, ఐఎస్‌పీ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వంటి ఎన్నో కార్యక్రమాలను దేశం నలుమూలల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబార్ కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్, ఐఎస్‌పీ ఈసీ మెంబర్స్ డాక్టర్ ఆశిష్ జైన్, డాక్టర్ ఆశిష్ నిచానీ, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.రవీంద్రనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.రామనారాయణ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 11 / 2023

Between:-
Addepalli Lakshmi, W/o.Yedukondalu, R/o. Pattabhi Puram, 2/13 line,Om Sai Apartments, Guntur. ...Petitioner
And
1)Savitramma,W/o.Ranga Reddy,R/o.Rajagari Thota, 4th lane, 18th Cross Road, Guntur, 2) Parimisetty Ramana, W/o.Siva Koteswara Rao, R/o. D.No.25-17-30, 7th lane, Srinivasaraopet, Guntur, 3)Thokala Sai Naveen Babu,S/o.Srinivasa Rao, R/o. D.No. 11-4-180, Rajagari Thota, 4th lane, Near T.T.D. Kalyana Mandapam Road, Guntur, 4)Thokala Adi Lakshmi, W/o.Srinivasa Rao, R/o.D.No.11-4-180, Rajagari Thota,4th lane, Near T.T.D.Kalyana Mandapam Road, Guntur, 5)Makineni Tirupathi Rao, S/o.Sitaramaiah, R/o.flat No.101,Yagarti fort apartments, Rajendra Nagar, 2nd lane, Guntur, 6) Dandeti Srinivasa Reddy, S/o.Nagi Reddy, R/o. Flat No.S2, Swarna residency, Krishna Nagar, 4th lane, Guntur,7)Ganapavarapu Markandeyulu, S/o.Singa Babu,C/o.Z.P.Quarters, Nagarampalem, Guntur, 8) Kondaveeti Koteswara Rao,Subba Rao, R/o. D.No. 11-4-203, Rajagari Thota, 4th lane, beside liberty Cinimatheater,Guntur,9)Guntumukkala Naga Bhulakshmi,S/o.Venkata Swami, R/o.D.No.26-85/B, Venkata Krishnapuram, Pedakakani Mandal, Guntur Dist.,10)Monaboti Chandra Sekhar, S/o.M. Raghavulu,R/o.Door.No:8-19/1-126, 3rd lane, Arundathi Nagar, Near Venkateswara Swamy temple, Guntur,11)Shaik Sharif,S/o.Shaik Nasar Vali, R/o. D.No. 24-33-81, 22/2 lane, Nallacheruvu, Guntur,12) Kedari Satish, S/o Sambasiva Rao, R/o. Balaji Nagar, 8th lane, Old Guntur, Guntur. .....Respondents
పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.నిదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.31-03-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ|| గం||10.30 ని||లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు ఉన్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 31-03-2023.

NALLAKA VENKTA VENU,
Advocate for petitioner,Guntur

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-తాడికొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభ ుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ మేడా హనుమంత రావు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శని వారం తాడికొండ ఏరియా ఏఐటీయూసీ మహా సభ జరిగింది. ముందుగా బస్టాండ్ సెంటర్ నుంచి యార్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడారు. ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పేరుతో ఉద్యోగాలు భర్తీ చేయడం తగదన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నాయని విమర్శించారు. స్వతంత్ర పోరాటంలో ఏఐటీయూసీ పాత్ర కీలకమని గుర్తుచేశారు. కార్మిక సంఘాల ఐక్యతకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు పీఎఫ్, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు, ఏరియా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, నాయకులు గుర్రంకొండ సత్యానందం, చింతల భాస్కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖమ్మంపాడు దేవుని దయ, హమాలీల నాయకులు కలవకొలను సాంబయ్య, రేపూడి శ్రీనివాసరావు, బుల్లా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

*ఏఐటీయూసీ తాడికొండ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులుగా నాగుల్ మీరా, జీవీ రాజు

ఏఐటీయూసీ తాడికొండ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నాగుల్ మీరా, జీవీ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఏరియా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా నాగుల్ మీరా, రాజులతో పాటు మరో 15 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. పలువురు కార్మికులు నాగుల్ మీరా, రాజులను అభినందించారు.

చలో రాజ్‌భవన్‌ను జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన జరగబోయే చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి పిలుపునిచ్చారు. గుంటూరులోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంటే, నరేంద్ర మోదీ దేశంలో నియంతృత్వ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ దేశ ప్రజల సొమ్ము రూ.10 లక్షల కోట్లు అదానీ నకిలీ కంపెనీలలో పెట్టుబడులు పెట్టించి, ప్రజల్ని మోసం చేశారని విమర్శించారు. మోదీ తన ఎనిమిదేళ్ల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.5 లక్షల కోట్లు బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేయటం తగదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని, అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయమని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే మోదీ పారిపోయారని ఎద్దేవా చేశారు. అదానీ ఒకప్పుడు ఆర్థిక స్థితిలో 304 స్థానంలో ఉండేవారని, ఇప్పుడు 3వ స్థానానికి ఎలా వచ్చారో మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్‌లు అదానీ ఆర్థిక నేరాలపై తక్షణం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీతో నడిచే సైకిల్‌పై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ విశ్వవిద్యాల యంలో ఉన్న ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) ఆధ్వర్యంలో రిమోట్ ద్వారా పనిచేసే పలు వాహనాల గురించి వినూత్నంగా ప్రయోగాలు చేసి వాటి ఉపయోగాల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు ఐఓటీ విభాగ అధిపతి డాక్టర్ పి.సత్యన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పరిశోధన, అభివృద్ధి(ఆర్ అండ్ డీ) భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వడ్డేశ్వరం, కుంచనపల్లి పరిసర గ్రామాలకు చెందిన పలు పాఠశాలలకు చెందిన బాలబాలికలు పెద్దసంఖ్యలో పాల్గొని ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ విభాగం వారు నిర్వహించిన పలు ప్రయోగాలను చూసి వైర్ లెస్ విధానం వలన ఉపయోగాలను తెలుసుకున్నట్లు ఆయన అన్నారు. బ్యాటరీ సహాయంతో నడిచే సైకిల్‌ను విద్యార్థుల చేత విజయవంతంగా నడిపించి అది పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఐఓటీ విభాగ అధిపతి డాక్టర్ పి.సత్యన్నారాయణ మాట్లాడుతూ రిమోట్‌తో కార్‌ను అదుపు చేయడం, డ్రైవర్ లేకుండానే నాలుగు చక్రాల వాహనాలు నడవడం, ఏదైనా వస్తువులు అడ్డుగా వచ్చిన సందర్భంలో వాహనాలు వాటంతటవే తనను తాను నియంత్రించుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, స్కిల్ అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ఆవిర్భావ సభతో పెను మార్పులు రానున్నాయని, సభతో సభవిష్యత్ అన్న రీతిలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభ జరగనుందని జనసేన పార్టీ గుంటూరు అర్బన్ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఈ నెల 14న మచిలీపట్నంలో జరగనున్న ఆవిర్భావ సభ పోస్టర్లను శనివారం నగర పార్టీ కార్యాలయంలో ఆయన విడుదల చేసారు. నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఆవిర్భావ సభకు అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాంగణం అని నామకరణం చేయటం ఎంతో ముదావహం అన్నారు. వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులు ఎన్నో దాడులకు, దౌర్జన్యా లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల రాజకీయ గురువైన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మరణించినప్పుడు కనీసం సానుభూతి కూడా తెలియచేయకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ మాత్రం ఆర్యవైశ్యులకు జనసేనలో సముచిత స్థానం ఇచ్చి ప్రోత్సహిస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులు జనసేనకు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ అరాచకాలు, దందాలు, దాష్టీకాలతో సాగుతున్న వైసీపీ రాక్షస పాలన అంతం కావాలంటే అది జనసేనకే సాధ్యమన్నారు. మచిలీపట్నంలో జరగనున్న సభకు జనసైనికులు, వీరమహిళలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆనంద్ సాగర్, సూరిశెట్టి ఉపేంద్ర, బందారు రవీంద్ర, పుల్లంశెట్టి ఉదయ్ కుమార్, బుడంపాడు కోటి, అందె వెంకటేశ్వరరావు, కోలా అంజి, తిరుపతిరావు, శెట్టి శ్రీను, కాశీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'కార్పొరేట్ కళాశాల పోరుబాట'

విశాలాంధ్ర-గుంటూరు : కార్పొరేట్ కళాశాలల వేధింపుల కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలుగు విద్యార్థి జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ అన్నారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరంలోని పలు కార్పొరేట్ కళాశాలలు ఉదయం 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు కళాశాలలు నిర్వహిస్తున్నారని, పరీక్షల పేరుతో విద్యార్థులను అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అయినా ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు మత్తు నిద్ర వీడటం లేదని ఆరోపించారు. గతంలో ఉన్న జీఓ ప్రకారం కళాశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల వద్ద నుంచి లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేసి నాణ్యమైన భోజనాన్ని కూడా పెట్టలేని పరిస్థితులలో నేడు ప్రైవేటు కళాశాలలు ఉన్నాయంటే చాలా బాధాకరమని అన్నారు. తెలుగు విద్యార్థి ఆధ్వర్యంలో కార్పొరేట్ కళాశాల పోరుబాట అనే పేరుతో ఆదివారం నుంచి ప్రతి కళాశాలను ప్రతి కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు, కుంచకర్ల ధర్మతేజ, ఏలూరి నరేంద్ర, కన్యధార హరీష్, సాయి, పూర్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మోసపోయిన ఉద్యోగులు, నిరుద్యోగులు

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ నాలుగేళ్ళ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు అన్నీ రకాలుగా మోసపోయారని గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అన్నీ వర్గాలను వెన్నుపోటు పొడిచిందన్నారు. నిరుద్యోగ యువతకు ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నేటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ రద్దు ఊసే లేదన్నారు. వైసీపీ పాలనలో అన్నీ వర్గాలు నష్ట పోయారని అన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఈ నెల 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు విద్యావంతులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం జరగాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమని అన్నారు. ఏపీలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. సమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కి తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు

విశాలాంధ్ర-గుంటూరు : ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై విజయవాడ లోని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో, ఎస్పీలతో, ఆర్ఐఓ, డీఈఓలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, ఆర్ఐఓ జి.సునీతా, డీఆర్ఓ కె.చంద్రశేఖర రావు, ఆర్డీఓ ప్రభాకర రెడ్డి, డీఈఓ శైలజ పాల్గొన్నారు.

విశ్వకవి భావుకతకు దర్పణం 'శ్యామ' కవితా సంపుటి

విశాలాంధ్ర-గుంటూరు : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ భావుకతకు 'శ్యామ' కవితా సంపుటి ఆయనలోని కవి హృదయం నీరాజనాలనర్పిస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంథాలయ ప్రాంగణం ధార్మిక విజ్ఞాన పరిషత్ హాలులో రవీంద్రనాథ్ ఠాగూర్ విరచిత 'శ్యామ' ఆంగ్ల కవితా సంపుటిని అదే పేరుతో జయ చాముండేశ్వరి పబ్లికేషన్స్ సౌజన్యంతో తెలుగులో ప్రముఖ అనువాదకులు కందిమళ్ల శివప్రసాద్ తీర్చిదిద్దిన శ్యామ గ్రంథాన్ని శనివారం ఆవిష్కరించారు. డాక్టర్ పాపినేని శివశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విశ్వకవి సాహిత్యం అత్యంత విశిష్టతతో కూడిన ఉత్కృష్టంగా ఉంటుందన్నారు. ఆయన సాహిత్యాన్ని ఆకలింపు చేసుకోవడం కష్టసాధ్యమైనదేనని అనువాద రచయితగా శివప్రసాద్ ఆ పరంగా గొప్ప విజయం సాధించాడన్నారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ రావి రంగారావు, ప్రజాసాహితి దివి కుమార్‌లు మాట్లాడుతూ ప్రేమతత్వాన్ని భిన్న కోణాలలో సృజించటం విశ్వకవిలోని కవితాత్మకతకు నిదర్శనమని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన కథ రచయిత, కవి కాట్రగడ్డ దయానంద్ మాట్లాడుతూ 13వ ఏటనే కవిత్వం వ్రాయటం మొదలుపెట్టి ఖండంతరాలు తన ఖ్యాతిని విస్తరించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని తెలియజేశారు. కార్యక్రమంలో కవి విమర్శకులు శ్రీరామ కవచం సాగర్, రావెల సాంబశివరావు, చెరుకూరి సత్యనారాయణ, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కేజీ శంకర్, పలువురు సాహితీవేత్తలు, కవులు, సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - అంగలకుదురు
ఆర్.ఓ.సి.నెం : **టెండర్ నోటీసు** తేది : 10-03-2023

గుంటూరుజిల్లా తెనాలి మండలం అంగలకుదురు గ్రామ పంచాయతీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే **27-03-2023 తేదీ సోమవారం 3.00గంటల** వరకు స్వీకరించబడి, అదేరోజు **27-03-2023 3.30గం||లకు** హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు పొంది టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలయందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	సప్లయి చేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	2023-2024 సం||నకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	రూ.500/-
2	2023-2024 సం||నకు మంచినీటి పంపుల విడిభాగములు సప్లయి చేయుట	రూ.500/-
3	2023-2024 సం||నకు పి.డబ్ల్యు.ఎస్. సామానులు సప్లయి చేయుట.	-
4	2023-2024 సం||నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	రూ.200/-
5	2023-2024 సం||నకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఆర్.సి.సి పార్కింగు బెంచీలు ఏర్పాటు చేయుట	-
6	2023-2024 సం||నకు గ్రామ పంచాయతీ సరిహద్దులలో సుస్వాగతం - నమస్తే బోర్డులు ఏర్పాటు చేయుట	-

సం/- జి. ప్రసాదరావు
పంచాయతీ కార్యదర్శి, అంగలకుదురు

Notice
IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE::GUNTUR
M.V.O.P.No: 238 / 2020

Between:
Gorikapadu Sam Sonu. - Petitioner
And
A.P.S.R.T.C, Rep.by its M.D.Vijayawada & Another -Respondents
To,
R-2:K.SOWRI, S/o.Neelambaram,
R/o. Vallapurao Palem Village, Ponnur Mandal, Guntur Dist-522125
(Driver Of the APSRTC BUS bearing No: AP 29 Z 0365)

పై నెంబరు O.P లోని పిటీషనర్ యాక్సిడెంట్‌లో తనకు తగిలిన గాయాలకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P.లో 2 రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈవార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:14-03-2023**కి వాయిదా వేసినారు. కావునఆ రోజున **ఉ. గం.10-30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 14-03-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొమటినేని శ్రీనివాసరావు, పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు,
సెల్ : 9912345699

తనపై దాడి చేశారంటూ రోడ్డెక్కిన సర్పంచ్

విశాలాంధ్ర-తెనాలి : గ్రామంలో రోడ్డు విషయంలో జోక్యం చేసుకుని తనపై దండోరా నాయకుడు దాడి చేశాడంటూ సర్పంచ్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరు సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి శుక్రవారం రాత్రి గ్రామ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామంలో రోడ్డుకు సంబంధించి సర్పంచ్ బంధువులకు, గ్రామంలోని దండోరా నాయకుడు పొన్నెకంటి రమేష్ బంధువుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. దీనిపై రమేష్ జోక్యం చేసుకుని సంబంధిత స్థలం వద్ద సర్పంచ్‌తో మాట్లాడే క్రమంలో ఇరువురి మధ్య వాదోపవాదాలు తీవ్రస్థాయికి చేరాయి. పరస్పరం నెట్టుకున్నారు. దీంతో మనస్తాపానికి గురైన సర్పంచ్ తన కుటుంబసభ్యులతో కలిసి గ్రామ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తనపై రమేష్ దాడికి పాల్పడ్డాడని ఆరోపించారు. సర్పంచ్‌కే గ్రామంలో రక్షణ లేకుండా పోయిందని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రసన్నకుమార్ రోడ్డుపై బైఠాయించి ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దని, స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో ఆమె అక్కడి నుంచి నేరుగా తెనాలి జిల్లా వైద్య శాలకు వెళ్ళి చికిత్స నిమిత్తం చేరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ ప్రీతి మాట్లాడుతూ పోలీసులు సమక్షంలోనే గొడవ జరిగిందన్నారు. తనపై రమేష్ దాడికి పాల్పడ్డాడని, అయినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. అలాంటప్పుడు స్టేషన్లో న్యాయం ఎలా జరుగుతుందన్నారు. తన చేతికి గాయం కావటంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరానని, పోలీసులకు ఫిర్యాదు చేస్తాననని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొలకలూరు సర్పంచ్ చోప్రా ప్రీతిని సర్పంచుల నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరంజనేయులు, గుంటూరు జిల్లా సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముప్పాళ్ల మనోహర్, గుంటూరు జిల్లా సర్పంచుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అరుదుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : వట్టిచెరు కూరు మండల పరిధిలోని ఇంజ నంపాడు సీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం ప్రత్యేక తల్లిదండ్రుల సమావేశాన్ని ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు డి.సుధీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ మూడో తేదీ నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం విద్యార్థులను ఇప్పటి నుంచే సంసిద్ధులను చేయుటకు తగిన సూచనలు అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించాలని, ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత విశ్రాంతి, సరిపడా నిద్ర ఉండాలని, టీవీలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, పాఠ్యాంశాలను రివిజన్ చేసుకోవా లని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఈ.శైలజ, ఎలిజిబెత్ రాణి, నాగమల్లేశ్వరరావు, వీరయ్య, శివకుమారి, తల్లిదండ్రులు కమిటీ సభ్యులు శ్రావణి, కోమలి, రాధా, రఘు రామారావు భవాని, ముబీనా, శ్రీవాణి, భవాని, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి గంజి చిరంజీవికి లేదు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళ గిరి తాడేపల్లి నగరపాలక సంస్థ లోని డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ వ్యవహారాల సమన్వ యకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ పదవి వ్యామోహంతో వైసీపీలోకి వెళ్లిన గంజి చిరంజీవి నారా లోకేష్ యువ గళం పాదయాత్రకి వస్తున్న జనా దరణ చూసి ఓర్వలేక కులాల మతాల మధ్య చిచ్చు పెట్టె యత్నం చేస్తున్నా దన్నారు. చంద్రబాబు, లోకేష్‌లను విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు. నేతన్నలకు గుర్తింపునిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, ఎన్టీఆర్ చేనేతలకు చేతినిండా పని కల్పించుటకు జనతా వస్త్రాలు అందించిన విషయం అందరికీ తెలుసన్నారు. అధికారం ఎటు ఉంటే అటు చూసే వ్యక్తి గంజి చిరంజీవి అని, సీపీఐ తర్వాత కాంగ్రెస్ తర్వాత టీడీపీ నేడు వైసీపీ రేపు మరొకటి అన్నారు. టీడీపీ హాయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేతలకు 50 సంవత్స రాలకే పెన్షన్ విధానాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారన్నారు. వర్షాకాలంలో మగ్గాలలో నీరు వస్తే పది కిలోల బియ్యం ఇచ్చి దెబ్బతిన్న మగ్గాలకు నష్టపరిహారం అందజేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. నేతన్నలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించారని, గతంలో చేనేతలకు రుణాలు మాఫీ చేసిన ఘనత కూడా చంద్రబాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ్ రావు, తమ్మిశెట్టి జానకి దేవి, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : అడవి తక్కెళ్ళపాడులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర వసతి గృహంలో సెల్లో పెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ యూకే రాజు, స్నేహితుడు రావెల నల్లయ్య దాతల దాతృత్వంతో హెల్ప్ ఫౌండేషన్(సత్తెనపల్లి) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు, వైసీపీ నాయకురాలు డి.రాధ మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారే విజయాలను సాధించగలరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరీ మాట్లాడుతూ ఎవరైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మాటలు వింటారో వారే విశ్వవిజేతలు అవుతారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాల్మన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, జిల్లా హెల్ప్ ఫౌండేషన్ మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు నాగభూషణం, విశ్వేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతో మహిళలు విజయం సాధించాలి

విశాలాంధ్ర-గుంటూరు : తాము ఎంచుకున్న రంగంలో ఓర్పు నేర్పు అలవర్చుకొని సాంకేతిక విద్యతో మహిళలు విజయం సాధించాలని శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ రంగనాయకి తెలిపారు. స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ కేవీ రంగనాయకి మాట్లాడుతూ ఇతిహాసాలలోని లక్ష్మీ సరస్వతి పార్వతీల చరిత్రను తెలుసుకొని నేటి మహిళల స్ఫూర్తి పొందాలని కోరారు. గౌరవ అతిథి డాక్టర్ టి.రాధాబాయి ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ సుధా మూర్తి చేసిన సమాజ సేవలను, వారు పొందిన పద్మభూషణ అవార్డును గురించి విద్యార్థులకు తెలియజేశారు. విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్, ఫార్మా సూటిక్స్ హెచ్ఓడి డాక్టర్ సీతాదేవి మాట్లాడుతూ మహిళలు సాంకేతిక విద్యతో డిజిటల్ టెక్నాలజీలోను తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థి నులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, టీజేపీఎస్ కళాశాల బోటనీ శాఖ మాజీ హెచ్ఓడి డాక్టర్ డి.సోమేశ్వరి, ఫార్మా-డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నేడు అడిగోప్పల అమ్మవారి తిరునాళ్ళ

విశాలాంధ్ర-దుర్గి : మండలంలోని అడిగోప్పల శివారు నిదానంపాడులో వేంచేసియున్న మహా శక్తిపీఠం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర) మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఉదయం 5 గంటలకు బిందె తీర్థం, 6 గంటలకు అభిషేకం, 11 గంటలకు మహాపూర్ణాహూతి, మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు నక్షత్రహారతి, మంత్రపుష్పం, సాయంత్రం 5 గంటలకు పల్లకీ సేవ, రాత్రికి కుంకుమ బండ్లు ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు, కోలాట ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. త్రాగునీరు, సమృద్ధిగా నీటి సరఫరా, ప్రశాంతంగా వెళ్లి అమ్మవారిని దర్శంచుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశామని, భక్తులు లక్షలాదిగా విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా పొందాలని ఆశిస్తున్నాం.

మంగళగిరి తరలివెళ్లిన బీసీ నాయకులు

విశాలాంధ్ర-వినుకొండ: చలో మంగళగిరి. జనసేన పార్టీ పిలుపుమేరకు వినుకొండ జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం పవన్ కళ్యాణ్ నిర్వహించే బీసీ సదస్సుకు విను కొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున 93 కులాల చెందిన బిసి నాయ కులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తుమ్మ అనిల్, అభిమన్య, యూసుఫ్ పఠాన్ మరికొందరు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

మహా మృత్యుంజయయాగం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: పూజ్య శ్రీ హిమాలయ గురూజీ చేపట్టిన 72 గంటల అహెూ రాత్రి మహా మృత్యుంజయయాగం వేద పండితులతో మొదలైంది. శనివారం హెూమం నందు పాల్గొనే భక్తులకు గురూజీ చేతుల మీదుగా కంకణాలు ప్రధానం చేశారు. వినుకొండ సమీపంలోని సాయి బృధవనం వద్ద లోక శాంతి కోసం...వివిధ రకాల వైరస్‌లతో పెరిగి పోతున్న అనారోగ్యం సమస్యలు మటుమాయం కోసం పూజ్య శ్రీ హిమాలయ గురూజీ మహా మృత్యుంజయాగం తలపెట్టారు. శాంతి ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో హిమాలయ గురూజీ చేపట్టిన ఈ యాగం 72 గంటలపాటు నిర్విరామంగా జరగనుంది. ఇప్పటికే అఖండ జ్యోతి వెలిగించి... ఆ తరువాత నవరాత్రులను నడిపించిన గురూజీ ఇప్పుడు మహా మృత్యుంజయ యాగం జరిపించడం తమ ప్రాంత ప్రజలకు అదృష్టం అని మండల ఎం.పి.పి జయశ్రీ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల. పుల్లారావు, మోహన్ రావు, సుధాకర్, ప్రవీణ్, ఎల్ఐసి. వాసు, ఏరువ నాగ ముని కొండారెడ్డ, రోద్ద శ్రీనివాసరెడ్డి, కందుల లక్ష్మీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థం కావడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని అర్థమయ్యే విధంగా సరళమైన భాషలో బోధించాలని ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు అన్నారు. మండలంలోని కనమర్లపూడి ఎంపీపీఎస్ పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని నేరుగా పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల విద్యను, ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నూతన మెనూ పకారమే మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, క్రమం తప్పకుండా విద్యార్థులకు చిక్కి కోడిగుడ్డు అందజేయాలని తెలిపారు. ఉపాధ్యాయులందరూ బోధనా పరికరాలతో బోధిస్తే విద్యార్థులు త్వరగా అర్థం చేసుకోవడానికి వీలవుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.

పోలేరమ్మ దేవాలయంలో చోరీ

విశాలాంధ్ర-కారెంపూడి : పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పోలేరమ్మ, పాతపాటేశ్వర అమ్మవారి దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఉదయాన్నే ఆలయం శుభ్రం చేయడానికి వచ్చిన పూజారి చోరీ జరిగిన విషయాన్ని గమనించి ఆలయ కమిటీకి, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీస్ శాఖ గుంటూరు నుంచి క్లూజ్ టీంని రప్పించి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు 12 గ్రాములు బంగారం, అరకిలోకిపైగా వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దార్ల జయకుమార్, ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-యడ్లపాడు : 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కనే యడ్లపాడు తిమ్మాపురం గ్రామాల నడుమ నక్క వాగు సమీపంలో గుర్తు తెలియని మృతదేహం శనివారం లభ్యమయింది. యడ్లపాడు ఎస్ఐ పైడి రాంబాబు వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 35 సంవత్సరాల వయసు గల పురుషుని మృతదేహం పడి ఉండగా కనుగొన్నారు. శరీరంపై ఎటువంటి గాయాలు లేవని వివరించారు. మృతుని ఆనవాళ్లు లభ్యం కాలేదన్నారు. క్లూస్ టీం వచ్చి దర్యాప్తు చేస్తోందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తదనుగుణంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక నరసరావుపేటలోని హడ్స్ జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఐరన్ బెడ్స్(ఇనుప మంచాలను) విద్యార్థులకు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినూత్నంగా విద్యార్థులతో డే-విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలను సాధనకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్ వృత్తి చేపట్టి అనంతరం ప్రజా సేవ చేస్తున్నారని ఆయన స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండాలని వివేకానంద సూక్తిని ఆయన వివరించారు. లక్ష్యసాధనలో విఫలమైనప్పటికీ లక్ష్యం మీ స్థాయిని తగకుండా ఉంచుకోవాలని అన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్, లాయర్ వంటి ఉన్నత చదువులు చదువుకునేలా విద్యార్థులు దిశా నిర్దేశం చేసుకోవాలన్నారు. శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వసతి గృహంలోని విద్యార్థులకు మంచాలు అందజేయడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం మంచి విషయం అన్నారు. అందరికీ అమ్మఒడి అందుతున్నదా లేదా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పలు మార్పులు చేస్తూ నాడు నేడు కార్యక్రమాల కింద పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలోకి తీసుకురావడం జరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్, హ్యాండ్సఫ్ కంప్రెషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దిటి పోలేష్‌కు అభినందన సభ..

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని జాషువా కళా ప్రాంగణంలో పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన నాగిరెడ్డిపల్లికి చెందిన పెద్దిటి పోలేష్‌కు రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మున్సిపల్ చైర్ పర్సన్ సతీమణి షకీలా దస్తగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా పోలేస్‌ను అభినందించారు. అలాగే ప్రజలకు చేసిన సేవలు గురించి మాట్లాడుతూ పోలేస్ ఎప్పుడు ప్రజలకు సేవ చేయాలని, పదిమందికి ఉపయోగపడాలని తన వల్ల నలుగురు బాగుండాలని కోరుకునే మంచి వ్యక్తి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చదువుకున్న క్రమశిక్షణ కలిగిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత లభించిందన్నారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ బలహీనవర్గాలు ఉన్నతంగా ఎదగాలంటే మంచి అలవాట్లను కలిగి ఉండి మంచి సంస్కృతిని అవలంబించాలన్నారు. కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ చిత్తశుద్ధి కలిగిన నాయకులు ఉన్నారు కాబట్టే ఈ నియోజకవర్గంలో దళితులకు ఉన్నత పదవులు వస్తున్నాయన్నారు. అనంతరం దళిత గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో "మూక్ నాయక్" అవార్డు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పిటిసి జడ్డ రాములు రామయ్య, చిలకల జాన్ సుందర్ రావు, పిడుగు విజయబాబు, పిడతల దేవదాసు, బొజ్జ సుందర్ రావు, నాలావత్ బర్మా నాయక్, పొద్దేటి శాంతయ్య, మల్లవరపు రాజశేఖర్, అంగడి బాబు, అమృత పూడి హైద్రాజు, బుర్రి సురేంద్రబాబు, గండేపల్లి జీవన్ కుమార్, శ్రీమతి చందోలు నాగ వాణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెనుకబడ్డ వర్గాలకు వైసీపీ ప్రభుత్వం మోసం

విశాలాంధ్ర-నూజెండ్ల : రాష్ట్ర టీడీపీ ఇచ్చిన పిలుపుమేరకు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనే యులు ఆదేశాల మేరకు నూజెండ్ల మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళి యాదవ్ అధ్యక్షతన సంస్థాగత ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండలం తలార్లపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షునిగా ఒంటేరు ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా రావిపూడి శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు మీసాల సునీల్, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా మోతడక పద్మావతి, తెలుగు రైతు అధ్యక్షులుగా మద్దిరెడ్డి అంజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులుగా నల్లగండ్ల పోలు రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గడిపూడి రమేష్, ఐటీడీపీ(సోషల్ మీడియా) అధ్యక్షులుగా మీసాల అశోక్ ఏకగ్రీవ ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు మురళి యాదవ్ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ఏ ఒక్కరికి ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల రుణాలు గాని, ముస్లిం మైనార్టీకి లోన్ గాని ఇవ్వలేదన్నారు. వెనుకబడిన వర్గాలకు కార్పొరేషన్ లోన్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపటానికి బహుజ నులంతా ఏకమై ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చు అంజిరెడ్డి, కుంట కోటిరెడ్డి, మాదాల యలమంద, అళ్ల గురవరెడ్డి, కిష్టం నాగమల్లేశ్వరరావు, జక్కిరెడ్డి అబ్బిరెడ్డి, కిష్టం ఆంజనేయులు, మోతడక వీరాచారి, బైలడుగు తులసి రావు, రావులపల్లి శ్రీనివాస్ రావు, కొలుకులూరి నవకోటి, గడిపూడి ఏసురత్నం, మోరబోయిన సీతారామయ్య, పెనగండ్ల యోగేశ్వరరావు, ఒంటేరు వెంకయ్య, మీసాల పెద్దిరాజు, తోమాటి భాగ్యరావు, పూనూరి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

దొరికిన ద్విచక్ర వాహనం

విశాలాంధ్ర-యడ్లపాడు : దాదాపు 8 నెలల క్రితం పోగొట్టుకున్న తన ద్విచక్ర వాహనం దొరకడం, అదీ పోలీసులు ఫోన్ చేసి మరీ పిలిచి అప్పగించడంతో బాధితుడు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బోయపాలెం గ్రామానికి చెందిన షేక్ నాగోల్ తన ద్విచక్ర వాహనాన్ని బోయపాలెం సెంటర్లో నిర్మాణంలో ఉన్న తన ఇంటి ముందు ఉంచి పది నిమిషాల్లో ఇంటి లోపలికి పోయి వచ్చి చూసేసరికి వాహనం అదృష్టమైంది. ఎంత వెతికినా ఫలితం శూన్యం. దొరుకుతుందన్న నమ్మకం లేకపోయినప్పటికీ పెద్దల సలహా మేరకు యడ్లపాడు ఎస్సై పైడి రాంబాబుకు ఫిర్యాదు చేశారు. కాలక్రమంలో వాహనాన్ని కూడా మర్చిపోయాడు. ఈ క్రమంలో ఇటీవల గుంటూరులోని కొత్తపేట సమీపంలో అక్కడ పోలీసులు వాహన తనిఖీ సందర్భంగా ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదిలేసి పరారైనాడు. నెంబర్ ప్లేట్ కూడా లేని ఆ వాహనాన్ని పోలీసులు ఇంజన్ నెంబరు ఛాసిస్ నెంబర్ల ఆధారంగా బండి యజమాని అడ్రస్ కనుగొన్నారు. అయితే ఓనర్‌కు చెందిన ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో ఆ నెంబరుపై కాల్ డేటా, యడ్లపాడు ఎస్ఐ పైడి రాంబాబుల సహకారంతో నాగుల్‌కు సమాచారం ఇచ్చారు. శనివారం తన వాహనాన్ని గుంటూరు నుంచి తెచ్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. యడ్లపాడు యస్ఐ రాంబాబు సహాయ, సహకారాలతోనే తన బైక్ తనకు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశాడు.

వదంతులను నమ్మకండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక లాలాపేటలో కొన్ని వందల సంవత్సరాల చరిత్ర గల పెద్ద మసీదు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణకై ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో వస్తున్న వదంతులతో కూడిన వార్తలు ఒట్టి అపోహలని పెద్ద మసీదు ముతవల్లి ఎంఎ కలీం బేగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మసీదులో జరుగుతున్న అభివృద్ధి పనులు సందర్శించడానికి వస్తున్న అధికారులను ఉటంకిస్తూ తమ తమ భావాలను మసీదు ప్రతిష్టకు భంగం కలిగేలా వార్తలను ప్రచురిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరహా వార్తలు పవిత్ర మసీదును కించపరిచేలా ఉన్నాయని, ఈ నేపథ్యంలో సంయమనంతో వ్యవహరించమని ఎంఎ కలీం బేగ్ విజ్ఞప్తి చేశారు.

అత్యాచార నిందితుడిపై కేసు

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని నెమలికల్లు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనిలో మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన బుల్లా హాజరత్ మస్తాన్ శనివారం అత్యాచారం చేయగా అతనిపై అత్యాచారం, పోక్సో చట్టం కింద అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చలో రాజ్ భవన్'కు తరలిరండి..

విశాలాంధ్ర-వినుకొండ: కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాల మేరకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్.ఐ.సి), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) లను అదానీ, అంబానీ కోసం అప్పనంగా ప్రయివేట్ పరం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున తీవ్రంగా ఖండిస్తూ సోమవారం విజయవాడలో జరిగే 'చలో రాజ్ భవన్' కార్యక్రమాన్ని తలపెట్టిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన దేశ సంపదను మనమే కాపాడుకోవాలని ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ రావాలని వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ కె నాయుడు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాకముందు ప్రపంచ కుబేరుల జాబితాలో అదాని 609వ స్థానంలో ఉన్నారని, బీజేపీ అధికారంలోకి వచ్చాక రెండో స్థానంలో నిలిచారని, ఆర్థిక నిపుణులకు సైతం అంతుచిక్కని వ్యవహారంలో ఆయన ఆస్తులు పెరిగాయని అన్నారు. మోడీ ప్రభుత్వంలో ధనవంతుడు ఇంకా ధనవంతుడు అవుతున్నారని, పేదవాడు కటిక పేదవాడు అవుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతాంగం,రైతు కూలీలు, చిన్నచిన్న పెట్టుబడి దారుల గురించి ఆలోచిస్తుందని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వానికి జగన్ మోహన్ రెడ్డి మెడలు వంచడం తప్ప ఆయన ఎవరి మెడలు వంచడం లేదని, ఉత్తుత్తి మాటలు అని మండిపడ్డారు.

శిలా విగ్రహాలు ధ్వంసం

విశాలాంధ్ర-వినుకొండ: అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ప్రాంగణమునందు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శిలా విగ్రహాలను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దేవత వృక్షములు, నవగ్రహాలకు సంబంధిం చిన వృక్షములు పూర్తిగా నరికివేశారు. భవిష్యత్తులో ఆలయానికి భక్తులు రావడానికి భయాందోళనలకు గురయ్యే విధంగా సంఘటనలు జరుగుతున్నాయి. పురాతన ఆలయం చరిత్ర కలిగిన ఆలయమును పట్టణ పోలీసు వారు పూర్తి భద్రత కల్పించి రక్షణ ఇవ్వాలని శనివారం ఆలయ సేవకులు, పట్టణ సీఐ బి.అశోక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సమాచారం అందుకున్న సిఐ బి.అశోక్ కుమార్ ఆలయాన్ని సందర్శించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

నేడు శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో గల శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బాబా వారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పూజలు నిర్వహించబడుతాయని అన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆలస్యంగా వస్తే అనుమతి లేదు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 18 వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను ఉదయం 8.45 గంటల నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. 9.30 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చిన ఎవరినీ అనుమతించబోమన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆన్‌లైన్‌లో సర్క్యులర్ విడుదల చేశారు. పదో తరగతి పరీక్షల టైమ్‌టేబుల్‌ను విద్యార్థుల కోసం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. అన్ని పరీక్షలను నిర్దేశించిన తేదీల్లో ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు నిర్వహిస్తామని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

విద్యార్థులకు సూచనలు.. హాల్ టికెట్లు పొందాక విద్యార్థులంతా తమ పేరు, పుట్టిన తేదీ, ఫొటో వంటి అన్ని వివరాలను సరిచూసుకోవాలి. వాటిలో పొరపాట్లు గమనిస్తే పాఠశాల హెడ్‌మాస్టర్/ప్రిన్సిపాల్‌ని సంప్రదించాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌లను తమతో పాటు పరీక్షకు తీసుకెళ్లాలి. హాల్‌టికెట్ లేకపోతే పరీక్షకు అనుమతించరు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, స్పీకర్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్, కెమెరాలు, ఇయర్ ఫోన్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదు. ఎవరైనా వాటిని లోపలకు తీసుకువెళ్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. విద్యార్థులు ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ ప్రశ్నలను వేర్వేరు సమాధాన పత్రాల్లో రాయాలి. ఈ రెండింటి కోసం వేర్వేరుగా 12 పేజీల సమాధానాల బుక్‌లెట్లు ఇస్తారు. 12:45 గంటల వరకు పరీక్ష హాల్ నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించరు.

పల్నాడు ప్రాంతంలో నాగిరెడ్డి కృషి మరువలేనిది: సీపీఐ

విశాలాంధ్ర-దాచే పల్లి : ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ మంద పాటి నాగిరెడ్డి అని సీపీఐ జిల్లా సహా య కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. శనివారం ఇరికేపల్లి మందపాటి నాగిరెడ్డి స్థూపం వద్ద మందపాటి నాగిరెడ్డి 18 వర్ధంతి సభ సీపీఐ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. సీపీఐ అరుణ పతకాన్ని మందపాటి రామిరెడ్డి ఆవిష్కరించారు. నాగిరెడ్డి చిత్రపటానికి బుర్రి విజయ కుమార్ రెడ్డి, మందపాటి రమేష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ నాగిరెడ్డి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యపరిచి సాగర్ ప్రాజెక్టు వచ్చేంతవరకు పోరాటం చేశారని గుర్తుచేశారు. నడికుడి టు బీబీనగర్ రైల్వే మార్గం కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. పల్నాడు ప్రాంతంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు కృషి చేశారన్నారు. దుర్గా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంలో కృషిచేసి స్థానికులకు అనేక మందికి ఉద్యోగాలు ఇప్పించారన్నారు. నడికుడి మునుసూపుగా, నడికుడి గ్రామ సర్పంచ్‌గా పది సంవత్సరాలు మాచర్ల, గురజాల శాసనసభ్యునిగా 13 సంవత్సరాలు పనిచేశారని చెప్పారు. గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ గాను... రాష్ట్ర రైతు సంఘం నాయకులు గాను... కార్మిక నాయకుడిగా ప్రజలకు ఎనలేని సేవ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్రి కృష్ణారెడ్డి, టి.శ్రీరాములు, మాచర్ల ఏరియా కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి, సైదా, ఎస్కే గాలిషా, ప్రత్తిపాటి వెంకట్, నాగరాజు, ఎడ్ల భాస్కరు, బుర్రి ఝాన్సీ, ఎన్.సీతారామరెడ్డి, ఎన్.సత్య, పల్లపు కోటేశ్వరరావు, కొమర వెంకటరావు, మురికిపూడి ఆనందు, కలుకూరి వెంకటేశ్వర్లు, యాకోబు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారు నక్లెస్ బహుకరణ

విశాలాంధ్ర-దుర్గి : శ్రీనిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని శనివారం హైదరాబాద్ చెందిన గొడవర్తి జయలక్ష్మి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారి తిరునాళ్ళను పురస్కరించుకుని భక్తురాలు జయలక్ష్మి రూ.1.50 లక్షల విలువైన బంగారు నక్లెస్, పసుపు, కుంకుమ, పూజ సామాగ్రితో శనివారం అమ్మవారి ఆలయానికి వచ్చారు. నక్లెస్, పూజ సామాగ్రిని పూజ చేయించారు. అనంతరం ఆమె ఆలయ సన్నిధిలో బంగారు నక్లెస్‌ను ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబుకు అందజేశారు. ఆమె వెంట పెద్దలు కరాలపాటి సుబ్బారావు ఉన్నారు.

క్రమశిక్షణే విద్యార్థి ఎదుగుదలకు నాంది

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : సెయింట్ ఆన్స్ పాఠశాలలో మటసారథులు మదర్ అంతోనమ్మ వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధన అంశాలను ఆలకించి తగు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల క్రమశిక్షణను చదువు పట్ల శ్రద్ధను గ్రహించారు. పాఠశాల చేస్తున్న కృషి పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిస్టర్ వేలంగిని జ్యోతి మటసారథులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గురజాల : యువకులు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవడం నేటి సమాజానికి ఎంతో అవసరమని తహశీల్దార్ ఎం.దానియేలు అన్నారు. జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన బైబిల్ క్విజ్‌లో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్నాడులో పలు ప్రాంతాల నుంచి యువతి యువకులు ఈ క్విజ్ కార్యక్రమంలో పాల్గొనడం హర్షనీయమన్నారు. క్విజ్‌లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్ర మానికి సహకరించిన పల్నాడు దైవ సేవకుల సహవాసం పాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి నవజీవన్, 18వ వార్డు కౌన్సిలర్ చింతకాయల కళ్యాణ్, చర్చ్ సెక్రెటరీ కత్తి ఎనూకతో పాటు సంఘ పెద్దలు, పాస్టర్ ప్రసాద్, మోహన్, శంకర్ పాల్గొన్నారు.

నలుగురికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫిబ్రవరి 28న తెనాలి పర్యటన సందర్భంగా తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందించిన అర్జీదారుల్లో నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం పంపిణీ చెక్కులను శనివారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారితో కలసి అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన నాలుగో ఏడాది మూడో విడత వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి అర్జీలు ఇచ్చిన వారితో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి ఏం సాయం కావాలో కనుక్కొనమని ఆదేశాలు ఇచ్చారని, ఆ వివరాలను సీఎం రిలీఫ్ ఫండ్ స్పెషల్ సెక్రెటరీకి పంపామన్నారు. ఎవరికైతే మెడికల్ సపోర్ట్ ఉందో వారిని ఆసుపత్రికి రిఫర్ చేశారని, అలాగే ఆర్థిక సాయంకు చెక్కులను పంపారన్నారు. తెనాలి మండలం పెదరావూరుకు చెందిన బిక్కి కమల కుమారికి రూ.2 లక్షల చెక్కును అందించారని, తెనాలి పట్టణం ఐతానగర్‌కు చెందిన వికలాంగురాళ్ళు కందుల అహల్య, కందుల అమూల్యకు వైద్యం నిమిత్తం సిటీ న్యూరో హాస్పిటల్, హైదరాబాదుకు పంపామని, టెస్ట్ అనంతరం రిపోర్ట్స్ రావలసి ఉందన్నారు. రిపోర్ట్‌ను బట్టి వైద్యానికి అయ్యే ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వీరికి ఆర్థిక సాయం క్రింద నేడు చెరో రూ.2 లక్షల చెక్కులను అందిచారన్నారు. పుట్టు మూగ, చెవిటి అయిన తెనాలి మండలం, ముత్తంశెట్టి పాలెం గ్రామానికి చెందిన దామర్ల చంద్ర శేఖర్‌కు రూ.2 లక్షల చెక్కును అందించి, చికిత్స నిమిత్తం ఆర్ఆర్ హాస్పిటల్‌కు పంపుతామన్నారు. అలాగే హియరింగ్ పరికరాలు అందిస్తారన్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామానికి చెందిన పోలియో బాధితురాలు, మానసిన వ్యాధులతో బాధపడుతున్న కొల్లూరు ఝాన్సీకి రూ.1 లక్ష చెక్కును అందిచారన్నారు. వీరిని మణిపాల్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రిఫర్ చేశామన్నారు. మొత్తం అర్జీలు ఇచ్చిన తొమ్మిది మందిలో నలుగురికి చెక్కులు అందించామని, మిగిలిన నలుగురు అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షిస్తున్నదన్నారు. వారిలో పమిడిపాగు హదస్సాకు తన వైద్యానికి ఖర్చు చేసిన రూ.6 లక్షలను రియంబర్స్‌మెంట్ చేస్తారని, ఇందులో రూ.5 లక్షలు మంజూరు చేశామని, వైద్య చికిత్స నిమిత్తం మణిపాల్‌కు రిఫర్ చేసి వైద్య ఖర్చులు అందించడం జరుగుతుందన్నారు. మచిలీపట్నానికి చెందిన గోవాడ సురేష్ కుమార్ గాల్ బ్లాడర్‌లోని రాళ్ళకి సంబంధించిన శస్త్రచికిత్స, ఊబకాయం నిమిత్తం ముఖ్యమంత్రికి అర్జీ అందజేయడం జరిగిందని, శస్త్రచికిత్స నిమిత్తం రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని, వీరిని యశోదా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రిఫర్ చేయడం జరిగిందన్నారు. తెనాలి మండలం, కంచర్ల పాలెం గ్రామానికి చెందిన బుల్లా కార్తీక్ తలసేమియా వ్యాధితో బాధపడుచున్నారని, చికిత్స నిమిత్తం సిటిజన్ ఆసుపత్రికి తరలించి, వీరికి వైద్య ఖర్చులను సీఎం సహాయ నిధి నుంచి చెల్లించడం జరుగుతుందన్నారు. కర్నాటి వెంకట నాగమణి కిడ్నీల చికిత్స నిమిత్తం విజయ ఆసుపత్రికి తరలించి, వీరి వైద్య ఖర్చులను సీఎం సహాయ నిధి నుంచి చెల్లించడం జరుగుతుందన్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుచున్న గడిబోయిన శివలక్ష్మీ తన శస్త్రచికిత్స నిమిత్తం రూ.16 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, వీరికి ఇప్పటి వరకు సీఎం సహాయ నిధి నుంచి రూ.11 లక్షలు అందించడం జరిగిందని, వీరి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి చెల్లించడం జరుగుతుందన్నారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్య శ్రీ ద్వారా ఎంతో మందిని రక్షిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో రెండడుగులు ముందుకు వేసి ప్రతి హాస్పిటల్‌ను కార్పొరేట్ హాస్పిటల్‌గా తీర్చిదిద్ది వైద్యానికి మరీ ముఖ్యంగా వికలాంగులు, ఆర్థిక స్తోమత లేని వ్యక్తులకు వైద్య సహాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామి రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీలకు చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో వైఎస్సార్ బడుగు వికాసం అనే విప్లవాత్మక పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు చేయూత ఇస్తుందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. మండలంలోని బోడవాడకు చెందిన కూరాకుల ఇస్సాకు కెనరా బ్యాంక్ ఆర్థిక సహకారంతో వైఎస్సార్ బడుగు వికాసం పథకం ద్వారా ఎంపీ సురేష్ సహకారంతో కారును మంజూరు చేశారు. శనివారం కారును ప్రారంభించిన ఎంపి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్ ఎస్సీ,ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా మార్చాలనే సంకల్పంతో ప్రభుత్వం 45 శాతం రాయితీపై వాహనాలను అందిస్తుందని, ఆర్థిక సహకారం అందిస్తున్న కెనరా బ్యాంక్ యాజమాన్యాన్ని అభినందించారు. పథకం ద్వారా కారు తీసుకున్న కూరాకుల ఇస్సాకు సీఎం జగన్, ఎంపి సురేష్, పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహనకు కృతజ్ఞతలు తెలిపారు. వీరివెంట బ్యాంక్ అధికారులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పర్చూ రు: ముస్లింల ఆత్మీయ సమ్మేళనం సభను చీరాలలో ఈనెల 19న ఆదివావారం గోలి సదాశివరావు కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి షక్ మీర్సాబాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ ఆలీ, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు పేదలకు ఎంతో ఉపయుక్తం

విశాలాంధ్ర - చీరాల : వైద్య శిబిరాలు పేద వారికి ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. మండలంలోని దేవాంగ పురి శివాలయంలో శనివారం చీరాల పీపుల్స్ ట్రామా అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,తెనాలి కిమ్స్ హాస్పిటల్,నెక్స్ జనరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. రిటైర్డ్ డియస్పి కట్టా రాజ్ వినయ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు పేదవారిని గుర్తించి వారికి అవసరమైన వైద్యసేవలు అందించడం ఎంతో మేలు చేకూరతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ఎస్ కె నాగూరబాబు, డాక్టర్ సురేష్, బట్ట మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహనరావు, ఎన్‌జియస్ సంస్థ చహిర్మన్ నాగండ్ల శివరామకృష్ణ, కార్యదర్శి వై సుమన్ రాజులు పాల్గొన్నారు. 300మందికి బిపి,కంటి,షుగర్, కీళ్లు, కాళ్ళు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. మహాసముద్రం శ్రీజిత్ స్వరూప్ పుట్టినరోజు సందర్భంగా కటా నాగేశ్వరీ భాస్కర్,కట్టా రాజ్ వినయ్ కుమార్‌లు శిబిరంలో పాల్గొన్న 150 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్సీగా కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

విశాలాంధ్ర - చీరాల : టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని శాసన మండలి అభ్యర్థిగా గెలిపించి రాబోయే శాసన సభ ఎన్నికల్లో ఈ ఎన్నిక మార్గదర్శకంగా ఉండేలా పట్టభద్రుల ఓటర్లు తమ తీర్పు ఓట్ల రూపంలో చెప్పాలని టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మద్దు లూరి మాల కొండయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మాలకొండయ్య మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెరుగైన ఫలితాలు రావటానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుద్దంటి చంద్రమౌళి, కౌతరపు జనార్ధనరావు, కూరపాటి పూర్ణ, గంజి పురుషోత్తం, పలగర్ల బాల సుబ్రహ్మణ్యం గుర్రం వెంకటేశ్వర్లు, అందే ఉమామహేశ్వరరావు, సయ్యద్ ముతహర్, అవ్వారు సాంబయ్య, మందగిరి వెంకయ్య, కాగిత ఆంటోని, బందు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర - చీరాల : దేశం కోసం పోరాటం చేసిన మహాను భావులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరని,బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ ను చూసి ఈ తరం చాలా నేర్చుకోవాలని మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. పేరాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఫలహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, అన్నంరాజు సుబ్బారావు,శీలం రవి పాల్గొన్నారు.

శాసనమండలి ఎన్నికలకు పటిష్ట బందోబస్తు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఈనెల 13వ తేది సోమవారం జరగనున్న గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న భద్రతా ఏర్పాట్లపై శని వారం ఎస్పీ మీడియాకు వివరించారు. జిల్లాలోని 13 మండలాలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. 27 గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ పోలింగ్ కేంద్రాలు, 13 టీచర్స్ ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలు మొత్తం 40 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఒక అడిషనల్ ఎస్పీ, 2 డీఎస్పీలు, 8 మంది సీఐలు, 40 మంది ఎస్.ఐ లు, 20 ఏ.ఎస్.ఐ లు, 95 హెడ్ కానిస్టేబుల్ లు, 367 మంది కానిస్టేబుల్ లు, 68 మంది హెచ్.జి లు, 98 మంది ఆర్మడ్ ఫోర్స్ మొత్తం 697 మంది పోలీస్ సిబ్బంది మరియు అధికారులతో పాటు 3 సెక్షన్ల ఏ.పీ.ఎస్.పీ బలగాలను వినియోగిస్తున్నామన్నారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను నియమించామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 6 చెక్ పోస్టలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్ని కలు జరిగే రోజున 13 స్ట్రైకింగ్ పార్టీ లను, 3 స్పెషల్ స్ట్రైకింగ్ పార్టీలను ఏర్పాటు చేస్తామ న్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించా లని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు గొడవలకు పోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉత్తర్వులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ నిర్వహించే అధికారులుతో సహా ఎవరు పోలింగ్ కేంద్రాలలోనికి నీరు, ద్రవ పదా ర్థాలను తీసుకువెళ్లరాదన్నారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐపాడ్, టాబ్స్ ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతిలేదన్నారు. ఎలక్షన్ నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100మీ దూరం వరకు గుంపులుగా ఉండరాదన్నారు. ఎన్నికల సంద ర్భంగా ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వాక్యాలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేస్తే చర్యలు తప్పవన్నారు. పోలింగ్ ముందురోజు నుండి ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని అభ్యర్థులు ఓటర్లను ప్రభా వితం చేసే ఎటువంటి పనులు చేయరాదన్నారు. బూతు లోపల ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమాలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయాలన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం: కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఏపీ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. శనివారం మండలంలోని చందోలు గ్రామంలో రెండో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు. నవరత్నాలలోని సంక్షేమ పథకాలు దేశంలోను అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నా యని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తు రాష్ట్రంలో సూపరిపాలన అందిస్తు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కులం, మతం పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఎక్కడా అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా నవరత్నాలను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలు ఆదరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ షేక్ బాజీ, వైస్ ఎంపీపీ రామరాజు, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్,బాపట్ల ఏఎంసి డైరెక్టర్ మండే విజయ్ కుమార్, జడ్పీటిసి ఎంపీటీసీలు, మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రకాష్, శివారెడ్డి, గ్రామ సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మునీర్, తాసిల్దార్ సుధారాణి, ఎంపీడీవో పద్మజా, మండల గ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా

కన్నెతి చూడని అధికారులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చాయి. కబ్జాదారులు దర్గాగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి నోట్ల కట్టలతో కడుపు నింపుకుం టున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల నుండి రెవెన్యూ అధికారుల వరకు కబ్జాదారులకే మద్దతు పలకడం విశేషం. పట్టణ శివారులోని మూలపాలెం జగనన్న లేఅవుట్ ఎదురుగా 100 ఎకరాల భూమిని దర్గాగా కబ్జా చేసి, కాల్వ సైతం పూర్తిగా కబ్జా చేశారు. కబ్జా చేసిన స్థలాల్లో శాశ్వత నిర్మాణాలు నిర్మిస్తున్నా ఏ అధికారి కూడా అటువైపు చూడకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించాల్సిన అవసరం లేదని కొందరు అధికారులు తీరు కనిపించడంపై సర్వత్ర విమర్శలను గుప్పిస్తున్నాయి. ఉన్నతాధికారుల మాటకు కట్టుబడితే కబ్జాదారుల ఆటలు కొనసాగడం లేదంటే రైతులను ఇరుకున పెట్టేటు వంటి అధికార జీవోలతో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారిపోయిందని పలువురు వాపోతున్నారు. కబ్జాదారుల విషయంపై ఏ అధికారి కూడా స్పందించక పోవడం సిగ్గుచేటని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కబ్జాదారులు దర్గాగా కబ్జా చేయడమే కాకుండా ఆ ప్రదేశాలలో మతతత్వ విధానాలను రెచ్చగొట్టి విద్వేషాలతో భూములను ఆక్రమించాలని కుట్రలకు స్వస్తి పలికి సామాన్య నిరుపేదలకు చెందిన భూములను సొంతం చేయాలని ముఖ్యమంత్రికి, ఉన్నతాధికారులకు, నాయకులకు ప్రజలు కోరుతున్నారు.

ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల : శాసనమండలి ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునే వారంతా భారత ఎన్నికల సంఘం జారీచేసిన ఓటరు ఫోటో గుర్తింపు కార్డు (ఎపిక్)ను వెంట తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల బూత్ లోని సిబ్బందికి ఎపిక్ కార్డు చూపించలేకపోతే ఎన్నికల కమిషన్ అనుమతించిన ఇతర గుర్తింపు కార్డులు సర్టిఫికెట్‌లు అయినా ప్రత్యామ్నాయంగా చూపించవచ్చన్నారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రైవేటు పారిశ్రామిక సంస్థలలో ఉద్యోగులుగా ఉంటే ఆ సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డులు చూపాలన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అయితే వారికి జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, విద్యా సంస్థలలో ఉద్యోగులుగా ఉంటే అవి జారీచేసిన సర్వీసు గుర్తింపు కార్డు, యూనివర్సిటీలు జారీ చేసిన ఒరిజినల్ డిగ్రీ డిప్లమో సర్టిఫికెట్, అధీకృత సంస్థ జారీ చేసిన వికలాంగ ధ్రువీకరణ ఒరిజినల్ సర్టిఫికెట్, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సాధికారత మంత్రత్వ శాఖ జారీ చేసిన ప్రత్యేక వికలాంగ గుర్తింపు కార్డు (యు.డీ.ఐ.డీ)లు చూపించవచ్చని వివరించారు. ధ్రువీకరణ, గుర్తింపు కోసం వీటిలో ఏదైనా చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు.

గన్నవరంలో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటించారు. ఈనెల 13 జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలోని చెందిన కొల్లా శ్రీనివాసరావు తండ్రి కొల్లా వెంకటేశ్వర్లు దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, గుదే తారక రామారావు, తొండపు ఆదినారాయణ కమ్మ శివ నాగేశ్వరరావు, సోమేపల్లి బాబు, పత్తిపాటి వేణుబాబు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'స్పందన' తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన బాపట్ల జిల్లాలోని 13 మండలాలలో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేశామన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి దూర ప్రాంతాల నుంచి ఎవరు రావద్దని ఆమె కోరారు.

మలుపులో ఆగిన లారీ - స్థంభించిన రాకపోకలు

- అవస్థలు పడిన విద్యార్థులు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రోడ్డు మలుపు తిరుగుతున్న సమయంలో స్టీరింగ్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా లారీ రహదారికి అడ్డంగా నిలిచి పోవడంతో విద్యార్థులు, వాహన చోదకులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.శనివారం బ్రిక్స్ లోడుతో వస్తున్న లారీ వెల్లటూరు - భట్టిప్రోలు ప్రధాన రహదారి నుంచి భట్టిప్రోలు గ్రామంలోకి వచ్చేందుకు స్థానిక రైల్వే గేటు వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో స్టీరింగ్ వదిలివేయడంతో మలుపులో రోడ్డుకు అడ్డుగా నిలిచి పోయింది. దీంతో వాహనాల రాక పోకలు స్థభించిపోయ్యాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు లారీ మలుపులోనే ఉండడం వలన ఆయా పాఠశా లలకు చెందిన బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహన చోదకులు, రైతులు ప్రధాన బస్టాండ్ మీదుగా చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు బస్సులు దిగి నడుచుకుంటూ వెళ్ళి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డుకు అడ్డుగా నిలిచిన లారీని తొలగించే విషయంలో అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్టూరులో జోరుగా బీజేపీ ప్రచారం

విశాలాంధ్ర - మార్టూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా సన్నారెడ్డి దాయాకర్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ మండలంలో బిజెపి యువమోర్చా రాష్ట్ర నేత కొక్కెర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగింది. పార్టీ స్వచ్ఛ భారత్ రాష్ట్ర నేత ఈదర శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఇరు ప్రాంతీయ పార్టీల పోకడ పట్ల ప్రజలలో విముఖత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని కోరి రాజ్యాంగ విలువల్ని గౌరవిస్తూ నిఖార్సయిన భారతీయు దుగా పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారన్నారు. కోట్ల ప్రజా ధనాన్ని నిర్వీర్యం చేస్తున్న ఎమ్మెల్యేలు పనితీరు పట్ల విసిగిపోయి ఉన్న ప్రజలు తమ పట్టభద్రుల నియోజవర్గం ప్రతినిధిగా సన్నారెడ్డి దయాకర రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. అధికారంలోని వైసిపి పార్టీ ముందుగానే ఓటమి గ్రహించి ఓటుకు రూ. 5 వేలు చెల్లించి అక్రమ మార్గంలో గెలుపుని కైవసం చేసుకోవాలని చూస్తుందని వారి ఆశలు ఆడియాశలు అయ్యేరోజు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రామకృష్ణ, పల్నాడు జిల్లా యువమోర్చా అధ్యక్షులు కేతన బోయిన హనుమంతరావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి యర్రం బసివిరెడ్డి, చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్ తాడిపత్రి జయా రామిరెడ్డి,, మార్టూరు బిజెపి నాయకులు శ్రీనివాస గుప్తా, చిలకలూరి పేట పట్టణ అధ్యక్షులు దడబిడా పుల్లయ్య , బిజెపి నాయకులు ప్రతాప ప్రసాదు, మాదవకృష్ణ, ఇంట్ల శ్రీధర్, సోమశేఖర్, కిసాన్ మోర్చా పరంకుశం శ్రీనివాస్, కామేపల్లి వెంకటేశ్వర్లు, తుల బంధుల సత్యన్నారాయణ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో పొగాకు నిందితులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో పొగాకు అపహరణకు పాల్పడుతున్న నిందితులను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ముండ్ల మూరు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ తెలిపారు. పసుపుగల్లు గ్రామానికి చెందిన ఎస్సీ రైతు వలేటి పేతురు రెండు రోజుల క్రితం పొలంలో ఏర్పాటు చేసిన 100 పురికొస పొగాకు తాడులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. బాధిత రైతు వలేటి పేతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శనివారం తెల్లవారుజామున పులిపాడు సమీపంలో గల రైల్వే బ్రిడ్జి వద్ద ముగ్గురు నిందితులైన ఏ1 కొమ్ముల చిన్న సుబ్బయ్య, ఏ2 గాలిముట్టి వెంకటనర్సు, ఏ3 గాలిముట్టి బాబు వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బాపట్లలో మళ్లీ విగ్రహాల లొల్లి..

వైఎస్సార్ విగ్రహం తొలగించిన స్థానంలో ఏర్పాటు చేయాలి: వైసీపీ నేతలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అధికార పార్టీలో ఉంటూ, కలిసి ప్రయాణం సాగిస్తూ అసమ్మతి వర్గంగా ముద్రపడిన కొందరు నేతలు విగ్రహాల లొల్లితో గళం విప్పడంపై నియోజకవర్గంలో చర్చనీ యాంశంగా మారింది. శనివారం బాపట్ల నియోజకవర్గం వైసీపీ నేతలు నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సాంబశివరావు నేతృత్వంలో బాపట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద దివంగత నేత రాజ శేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిరసన ప్రదర్శనలను నిర్వహించారు. మున్సిపల్ కార్యా లయం నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు శీలం రోజన్ బాబు మాట్లాడుతూ రాజకీయాలలో అధికార పార్టీది హవా కొనసాగడం సర్వ సాధారణమే కానీ, ఒక మహోన్నతమైన వ్యక్తి, రాష్ట్ర ప్రజల మేలుకోరి జాతీయ స్థాయిలో ఆరోగ్య ప్రదాతగా గుర్తింపు పొందిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని బాపట్ల నడిబొడ్డు నుండి తొలగించి ఊరి బయట నిరాదారమైన స్థానంలో ఉంచటం సిగ్గుచేటు కదా అని అధికార పార్టీ నాయకులను ప్రశ్నించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడైతే విగ్రహాన్ని ఆవిష్కరించారో అదే ప్రాంతంలో తిరిగి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పునః ప్రతిష్టిం చాలని రాష్ట్ర మాల మహానాడు తరపున అధికార పార్టీ నాయకులను కోరుతున్నామని తెలిపారు. అలాగే అధికార పార్టీలో పనిచేస్తున్న కర్లపాలెం ఎంపిపి వనజ, రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు ముప్పిరి రాజశేఖర్ అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలను గుప్పించారు. ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం మేమందరం కూడా పని చేస్తామని తీర్మానం చేసి అధికార పార్టీ నాయకులకు రాజశేఖర్ రెడ్డి విగ్రహం ప్రధాన కూడలిలో ఏర్పా టు చేసే విధంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మన స్సును మార్చాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతా కిషోర్, మోపర్తిజాన్, దేగల రవి రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులూ బాధ్యత వహించాలి

విశాలాంధ్ర - చీరాల : ఉపాధ్యాయులే కాక తల్లిదం డ్రులు కూడా పిల్లల పట్ల బాధ్యతతో మెలిగినప్పుడే విద్యార్థులు చదువులో రాణిం చగలుగుతారని ప్రధానోపాధ్యా యులు బి సాల్మన్ రాజు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు తాడివలస దేవరాజ్ అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాల్మన్ మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లి అని, ఉపాధ్యాయుల పైన ఎంత బాధ్యతుందో తల్లిదండ్రులు పైన కూడా అంతే బాధ్యత ఉందని అన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలను ప్రతిరోజు బడికి పంపించి పరిశుభ్రమైన వాతావరణంలో వారిని ఉంచినప్పుడే వారికి చదువు పట్ల ఆసక్తి కలుగు తుందని, హెూంవర్క్‌ను శ్రద్ధతో గమనించి ఇంటిదగ్గర పూర్తి చేయించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. తాడివలస దేవరాజు మాట్లాడుతూ పదవ తరగతి ప్రతీ విద్యార్థికి కీలకమెట్టని, పేదరికంలో పుట్టడం శాపం కాదని పేదరికాన్ని జయించి రాణించాలని అన్నారు. అనంతరం సబ్జెక్టు వారీగా మెలకువలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'చలో మచిలీపట్నం' విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : భావితరాల బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీని బలపరచాల్సిన అవసరం అన్ని వర్గాలపై ఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు శనివారం స్థానిక పోలేరమ్మ దేవస్థాన ప్రాంగణంలో జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ముందుగా మండల పార్టీ అధ్యక్షులు దూళ్ల సురేష్ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న పాలన ప్రజా కంటకంగా ఉందని ఎక్కడ చూసినా అవినీతి ఆశ్రితపక్షపాతం దుర్మార్గపు పాలన రాజ్యమేలుతుందన్నారు. స్వార్ధ రహితంగా రాజకీయాల్లోకి వచ్చి తన కష్టార్జితాన్ని ప్రజల కోసం వినియోగిస్తున్న మచ్చలేని నాయకుడు పవన్ కళ్యాణ్ కు మద్దతు తెలపాలన్నారు ఈనెల 14వ తేదీన మచిలీపట్నంలో జరగనున్న పదవ ఆవిర్భావ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం ఆరుంబాక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వేము కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గద్దం లక్ష్మీ ప్రసన్న నగరం మండల పార్టీ అధ్యక్షులు మహేష్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మత్తి భాస్కరరావు పార్టీ నాయకులు దేగల సుబ్బారావు ఏల్లెల భాస్కరరావు జజ్జర శ్రీనివాసరావు మత్తి శ్రీనివాసరావు జజ్జర శివయ్య తలాడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణ ప్రాణానికి రక్షణ

విశాలాంధ్ర - బాపట్ల : దిచక్రవాహనదారులు హెల్మెట్ దరించటం వలన ప్రాణానికి రక్షణ ఉంటుందని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లాలో నో యాక్సిడెంట్ డేను శనివారం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నా రన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటాం. నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు. హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాల బారిన నుండి బయట పడవచ్చునని, కొద్దిపాటి గాయాలతో ప్రాణాలు కాపాడుకోవచ్చునన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయా ణించేవారు హెల్మెట్ ధరిస్తే అది మీ ప్రాణానికే రక్షణగా ఉంటుందన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - బేతపూడి

రేపల్లె మండలం, బాపట్ల జిల్లా

టెండర్ ప్రకటన

బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, బేతపూడి గ్రామ పంచాయతీకి **01-04-2023 నుండి 31-03-2024** వరకు అవసరమైన సామానులు టెండర్ పద్ధతిపై అందించుటకు ధరఖాస్తులు కోరటమైనది. పూర్తి చేసిన ధరఖాస్తులు ఈ నెల **27వ** తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు పంపించాలి. దరఖాస్తులను ఈ నెల **28వ** తేదీన పరిశీలించటం జరుగుతుంది.

వ.నెం	పని వివరములు	ధరావత్తు
1	ఎలక్ట్రికల్ సామానుల విడిభాగాలు	రూ.100/-
2	పిడబ్ల్యుఎస్ సామానుల విడిభాగాలు	రూ.100/-
3	చేతిపంపుల సామానుల విడిభాగాలు	రూ.100/-
4	స్టేషనరీ సామానుల విడిభాగాలు	రూ.100/-
5	ప్రజారోగ్య సామాన్లు	రూ.100/-

పంచాయతీ కార్యదర్శి, బేతపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయము - బేతపూడి

రేపల్లె మండలం, బాపట్ల జిల్లా

టెండర్ పోస్టుల భర్తీకి ప్రకటన

బాపట్ల జిల్లా, రేపల్లె మండలం బేతపూడి గ్రామపంచాయతి పరిధిలో ఈ క్రింది ఇవ్వబడిన టెండరు పోస్టుల భర్తికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుంది.

వ.నెం	పని వివరములు	ధరావత్తు	పోస్టుల సంఖ్య
1	టెండర్ మోటర్ ఆపరేటర్ కమ్ ఎలక్ట్రిషియన్	రూ.50/-	1
2	టెండర్ అటెండర్ కమ్ నైట్ వాచ్‌మెన్	రూ.50/-	1
3	పంపు ఆపరేటర్	రూ.50/-	1
4	పంపు మెకానిక్	రూ.50/-	1

పై పోస్టులకు గాను **ది.01-04-2023 నుండి 31-03-2024** వరకు టెండరు పద్ధతిపై పనిచేయుటకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 27వ తేదీ సాయంత్రం **3 గంటలలోపు** ధరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల పరిశీలన ఈ నెల **28వ** తేదీన ఉంటుంది. పూర్తి వివరాలకు గ్రామ పంచాయితి కార్యాలయంలో సంప్రదించ గలరు.

పంచాయతీ కార్యదర్శి, బేతపూడి